క్లుప్తంగా

ముందస్తు పరీక్షలతో రొమ్ము కేన్సర్‌కు చెక్



నెల్లూరు సిటీ: ముందస్తు పరీక్షలతో రొమ్ము కేన్సర్‌ను అరికట్టొచ్చని కేన్సర్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ లక్ష్మి పేర్కొన్నారు. రొమ్ము కేన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని రెడ్‌క్రాస్ కేన్సర్ హాస్పిటల్లో బుధవారం నిర్వహించారు. మారిన జీవనశైలి, జంక్‌ఫుడ్, ఆహార అలవాట్లు, ఊబకాయం, వ్యాయామం లేకపోవడం తదితర కారణాలు రొమ్ము కేన్సర్‌కు దారితీస్తున్నాయని వివరించారు. రెడ్‌క్రాస్ కేన్సర్ హాస్పిటల్ వైద్యుడు నాగేశ్వరరావు, సర్జికల్ ఆంకాలజిస్ట్, సూపరింటెండెంట్ గీతా ఉషశ్రీ, రేడియేషన్ ఆంకాలజిస్ట్ లోకేశ్వరి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుతో ఓబీసీలకు అన్యాయం



సమావేశంలో బీసీ నేతలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): మహిళా రిజర్వేషన్ బిల్లుతో ఓబీసీ మహిళలకు అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌రావు ఆరోపించారు. నగరంలోని ఓ హోటల్లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నాగమల్లేశ్వరరావు, క్రాంతికుమార్, విజయమ్మ, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

సింహగర్జన జయప్రదానికి పిలుపు



మాట్లాడుతున్న సుభాన్

నెల్లూరు(మినీబైపాస్): గుంటూరులో ఈ నెల 29న నిర్వహించనున్న నూర్‌బాషా, దూదేకుల ముస్లిం సింహగర్జనను జయప్రదం చేయాలని సంఘ జిల్లా అధ్యక్షుడు సుభాన్‌బాషా పిలుపునిచ్చారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అల్తాఫ్, సాయిబాబు, షరీఫ్, హజ్రత్ అలీ, జహీర్‌బాషా, నిర్మల్, నవాజ్, అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన



నెల్లూరు(బృందావనం): శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పడారుపల్లిలోని విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన మహిషాసురమర్దిని నృత్యప్రదర్శన అలరించింది. విద్యార్థులు కీర్తి, దర్శిని, శ్రీప్రష్య, నందిని, అంజుష, యవశ్రీ, పల్లవి, వైష్ణవి, చైత్ర తదితరులు తమ నృత్యంతో పలువురి ప్రశంసలను అందుకున్నారు. కరస్పాండెంట్ చంద్రమోహన్, ప్రిన్సిపల్ రేవతి తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డుల అందజేత

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : తోటపల్లిగూడూరు మండలం నెలిమిట్టి కండ్రిగ ఎంపీపీ స్కూల్‌లో పీఎంయూ, ఐటీడీఏ నెల్లూరు వారి ఆధ్వర్యంలో యానాది కులానికి చెందిన మహిళలకు బుధవారం జాబ్‌కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ మందారాణి మాట్లాడుతూ, మొబైల్ ఆధార్ క్యాంపు ద్వారా ఎంత మంది యానాదులకు లబ్ధి చేకూరిందో తెలుసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఆధార్ కలిగి ఉండడం వల్ల కొత్త రేషన్‌కార్డులు, ఫ్యామిలీ మెంబర్‌ను యాడ్ చేయడంతో పాటు, హౌస్ హోల్డ్ క్లస్టర్ మ్యాపింగ్ చేయటం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని, యానాదులు విద్యావంతులై అన్నిరంగాల్లో రాణించాలని కోరారు. కోడూరు సచివాలయం-2 పరిధిలోని గ్రామాల్లో 30 కుటుంబాలకు జాబ్‌కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ప్రేమ్‌తేజ, కిరణ్, జాన్, సుధాకర్, మస్తాన్, కోడూరు పంచాయతీ సెక్రటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం

పొదలకూరు : స్థానిక పోలీస్‌స్టేషన్లో ఎస్ఈబీ అధికారులు రెండు వాహనాలకు బుధవారం వేలం వేశారు. ఈ సందర్భంగా సెబ్ సూపరింటెండెంట్ రవికుమార్ మాట్లాడుతూ మద్యం అక్రమ రవాణా కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలంపాట నిర్వహించినట్లు తెలిపారు. ఒక ఆటోతో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని వేలం వేసినట్లు చెప్పారు. రెండు వాహనాలకు కలిపి ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.72,500 కాగా వేలంలో రూ.1,22,800 వచ్చినట్లు వెల్లడించారు.

అన్నపూర్ణే.. సదాపూర్ణే



మూలస్థానేశ్వరాలయంలో అన్నపూర్ణ అలంకారం




గాజులాలంకారంలో కన్యకాపరమేశ్వరి



చందనాలంకారంలో పార్వతీదేవి



మహాలక్ష్మి ఆలయంలో గజలక్ష్మి అలంకారం



హరిహరనాథస్వామి ఆలయంలో రూ.10 లక్షల కరెన్సీ నోట్లతో ధనలక్ష్మి అలంకారం

నెల్లూరు(బృందావనం): శరన్నవరాత్రి మహోత్సవాలను నగరంలో వేడుకగా నిర్వహిస్తున్నారు. విశేషాలంకారాల్లో కొలువైన అమ్మణ్ణిని భక్తులు దర్శించుకొని తన్మయత్వం చెందుతున్నారు. ఆలయాల్లో విశేష పూజా కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు.

- నగరంలోని రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. లలితా కుంకుమార్చనను విశేషంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా దేవిరెడ్డి శైలజ, కృష్ణప్రసాద్, సుహాసిని, మల్లికార్జునరెడ్డి, అమూల్య వ్యవహరించారు.
- మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు అన్నపూర్ణగా దర్శనమిచ్చారు. నవావరణ పూజ, పుష్పాలంకారం, చండీహోమాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా అల్లూరు రఘురామయ్య, వెంకటకృష్ణమ్మ, మాగుంట రాహుల్‌సేన్‌రెడ్డి, కవిత, కుమారస్వామిరెడ్డి, లక్ష్మమ్మ దంపతులు వ్యవహరించారు.
- సీఏఎం హైస్కూల్ రోడ్డులోని ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు అన్నపూర్ణగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా పుట్టా వెంకటశేషారెడ్డి, ఉషారాణి దంపతులు వ్యవహరించారు.
- నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు భువనేశ్వరిదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కొణిజేటి రాధాకృష్ణయ్య, వెంకటసుబ్బరత్నమ్మ దంపతులు వ్యవహరించారు.
- సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు భవానిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కృష్ణ, శ్రీలక్ష్మి దంపతులు వ్యవహరించారు. అభిషేకం, పూలంగిసేవ, పల్లకిసేవ, చండీయాగాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా గువ్వల సందీప్‌రెడ్డి, స్వాతి, పచ్చిపాల ఫణికుమార్‌రెడ్డి, స్వర్ణలత దంపతులు వ్యవహరించారు.
- మూలాపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో అమ్మవారు త్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కృష్ణప్రసాద్, వసుంధర దంపతులు వ్యవహరించారు.
- స్టోన్‌హౌస్‌పేటలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చారు. మూలవర్లను లక్ష గాజులతో అలంకరించారు. ఉభయకర్తలుగా కోట సూర్యనారాయణ, లక్ష్మీకుమారి దంపతులు వ్యవహరించారు.
- నవాబుపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా రాంబాబు, పద్మ దంపతులు వ్యవహరించారు.
- కోదండరామపురంలోని మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా బాలవెంకటేష్, అనూరాధ, శ్రీనివాసులు, సుభాషిణి, చలువాది బసవేశ్వరరావు, సువర్చల, శ్రీరామ్ శ్రీనివాసులు, లావణ్య దంపతులు వ్యవహరించారు.
- సుజాతమ్మ కాలనీలోని అష్టలక్ష్మి మందిరంలో అమ్మవారు మీనాక్షిదేవిగా దర్శనమిచ్చారు. స్వర్ణ మహాలక్ష్మి, ఉమాదేవి అమ్మవార్లు విశేషాలంకారంలో కటాక్షించారు. ఉభయకర్తలుగా సురేంద్రకుమార్, పద్మావతి, చంద్రభాను, అపర్ణ, సర్వేపల్లి అజయ్‌కుమార్, లక్ష్మీశారద దంపతులు వ్యవహరించారు.
- విరాట్‌నగర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో అమ్మవారు రాజరాజేశ్వరిదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కాకులూరు రమేష్‌ఆచారి, ఉమామహేశ్వరి, వసంతకుమార్ ఆచారి, కర్పకవల్లి, యడ్లపూడి బ్రహ్మతేజ, బ్రహ్మహర్ష దంపతులు వ్యవహరించారు.
- నవాబుపేటలోని కామిశెట్టి వారి మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు పార్వతీదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారికి చందనాలంకారం చేశారు. ఉభయకర్తలుగా పారా శ్రీధర్‌శర్మ, సావిత్రి దంపతులు వ్యవహరించారు.
- బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమిచ్చారు. అభిషేకం, ధనలక్ష్మి హోమం, కుంకుమపూజ, అష్టలక్ష్మి వైభవాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా చందలూరి నాగేంద్రరావు, లీలాకుమారి, శేషగిరిరావు, లక్ష్మీప్రభ, సుధాకర్‌రావు, వెంకటజయలక్ష్మి దంపతులు వ్యవహరించారు.
- వేదాయపాళెంలోని అయ్యప్ప దేవస్థాన ప్రాంగణంలో గల గురువాయూర్ మహావిష్ణు, మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు ధాన్యలక్ష్మిగా దర్శనమిచ్చారు.
- మహాత్మాగాంధీనగర్‌లోని కృష్ణ మందిర ప్రాంగణంలో గల వైభవలక్ష్మి ఆలయంలో అమ్మవారు ధాన్యలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా మునునూరు మహాలక్ష్మమ్మ, పాలూరు విజయకుమార్, సుహాసిని వ్యవహరించారు.
- కంసాలివీధిలోని భ్రమరాంబ సమేత హరిహరనాథస్వామి దేవస్థానంలో అమ్మవారు ధనలక్ష్మిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని రూ.10 లక్షల కరెన్సీతో నేత్రపర్వంగా అలంకరించారు. ఉభయకర్తగా లక్ష్మీనారాయణ వ్యవహరించారు.

నెల్లూరు రూరల్: నరసింహకొండపై వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదిలక్ష్మి అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమిచ్చారు. పుణ్యాహవచనం, కుంభారాధన, పూర్ణాహుతి, సూక్తహోమం, తదితరాలను నిర్వహించారు. ఉభయకర్తలుగా బీద గిరిధర్ కుటుంబసభ్యులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ఈఓ గిరికృష్ణ పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): గాంధీ గిరిజన కాలనీలోని మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా రమణయ్య, వల్లెమ్మ దంపతులు వ్యవహరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వెంకటరమణ, ఆలయ అర్చకులు శేషయ్య, వెంకటరవి తదితరులు పాల్గొన్నారు.

- వెంకటేశ్వరపురంలో కొలువైన వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారు కృష్ణావతారంలో కొలువుదీరారు. ఉభయకర్తలుగా చల్లా రవికుమార్, లత దంపతులు వ్యవహరించారు. ఆలయ ప్రధానార్చకుడు సాయి భరద్వాజ, ఆలయ చైర్మన్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీతారామస్వామి మందిరంలో..



కృష్ణావతారంలో వెంకటేశ్వరుడు



గజలక్ష్మిగా ఆదిలక్ష్మి

నాయీబ్రాహ్మణులకు సముచిత స్థానం



మాట్లాడుతున్న రాము

నెల్లూరు (దర్గామిట్ట): నాయీబ్రాహ్మణులను చంద్రబాబు గతంలో అవమానించారని, అయితే ప్రస్తుతం అన్ని రంగాల్లో సముచిత స్థానాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత తాళ్లూరు రాము పేర్కొన్నారు. నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడారు. నాయీబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను సీఎం ప్రవేశపెట్టారని కొనియాడారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ నిలిచారని చెప్పారు. నేతలు ఉడతా రాజశేఖర్, మదన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఒకటినే పింఛన్‌ను జమ చేయరూ..



నెల్లూరు(పొగతోట): విశ్రాంత ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్‌ను వారి బ్యాంక్ ఖాతాల్లో జమయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరిబాబు, శ్రీనివాసులు కోరారు. నగరంలోని ఎన్జీఓ హోమ్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సర్వసభ్య సమావేశాన్ని డిసెంబర్ 17న నిర్వహించి నూతన కమిటీ ఎన్నికకు చర్యలు చేపట్టనున్నామని వివరించారు. 75 ఏళ్లు నిండిన విశ్రాంత ఉద్యోగులను వచ్చే ఏడాది ఫిబ్రవరి 16న సత్కరించనున్నామని తెలిపారు. అసోసియేషన్ నేతలు నాగేశ్వరరావు, డాక్టర్ విద్యసాగర్, శేషగిరిరావు, ఖాదర్‌మస్తాన్, వెంకమ్మ, రాజసులోచన, ప్రభుదాస్ పాల్గొన్నారు.

యోగా పోటీల్లో విజేతలకు అభినందన



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): భీమవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి.. తమిళనాడులోని విరుదునగర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి యోగా పోటీల్లో విజయం సాధించిన జిల్లా క్రీడాకారులను యోగా అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ నిర్మల నరసింహారెడ్డి అభినందించారు. నగరంలోని నిర్మల సౌధలో బుధవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భీమవరంలో నిర్వహించిన పోటీల్లో నాలుగు స్వర్ణ, రెండు కాంస్య పతకాలు.. విరుదునగర్‌లో జరిగిన జాతీయ స్థాయి చాంపియన్‌షిప్‌లో జిల్లా క్రీడాకారులు అరుణకుమారి, అనిత స్వర్ణ పతకాన్ని సాధించారని వివరించారు. కోల్‌కతాలో డిసెంబర్ 27 నుంచి 29 వరకు నిర్వహించనున్న పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ చూపాలని కాంక్షించారు. సెక్రటరీ ప్రసన్నకుమార్, యోగా మాస్టర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డౌనీహాల్ వార్షికోత్సవం



నెల్లూరు(బృందావనం): తెలుగు బాప్టిస్ట్ చర్చి డౌనీహాల్ నూతన ఆలయ భవన వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వీఆర్సీ సెంటర్‌లోని చర్చిలో సంఘ కార్యదర్శి గుర్రం అరుణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక వార్షికోత్సవ ఆరాధనలో సంఘ కాపరి రెవరెండ్ శ్యామ్‌కుమార్ వాక్యోపదేశం చేశారు. సంఘ ప్రాధాన్యాన్ని రెవరెండ్ మణిరావు వివరించారు. అనంతరం 65 ఏళ్లు దాటిని వారిని సత్కరించారు. సండే స్కూల్ చిన్నారులు నృత్యాలు చేశారు. డౌనీహాల్ గాయక బృందం ఆలపించిన భక్తిగీతాలు అలరించాయి. చర్చి చైర్మన్ సురేంద్రబాబు, ట్రెజరర్ విజయభాస్కర్, క్వైర్ డైరెక్టర్ బిల్లీ శ్యామ్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

నెల్లూరు(బృందావనం): సంతపేటలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం నిర్వహించనున్న ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌ను ధర్మకర్తల మండలి చైర్మన్ చందోలు సతీష్‌కుమార్ బుధవారం ఆహ్వానించారు. ఇస్కాన్ సిటీలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత కొణిదెల సుధీర్, రాఘవేంద్ర, పార్వతి, నానీ, వెంకటేష్, మస్తాన్, నిస్సార్, జావీద్, హరీష్‌తో కలిసి వెళ్లి అందజేశారు.

వర్ధమాన సమాజానికి పుస్తకాల బహూకరణ

నెల్లూరు(బృందావనం): పురమందిర ప్రాంగణంలోని నెల్లూరు వర్ధమాన సమాజ గ్రంథాలయానికి పుస్తకాలను సీనియర్ గాయకుడు మార్తాటి శ్రీనివాసులు బుధవారం బహూకరించారు. తన తండ్రి లక్ష్మీనరసయ్య స్మృత్యర్థం వీటిని గ్రంథాలయ కార్యదర్శి మజ్జిగ ప్రభాకర్‌రెడ్డికి అందజేశారు. కళాకారులు ఆనంద్, కనకరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

నెల్లూరు(బారకాసు): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇక్కట్లు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. రాజరాజేశ్వరి ఆలయంలో ఏర్పాట్లను నగరపాలక సంస్థ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. పారిశుధ్య పనులను నిరంతరం చేపట్టాలని సూచించారు. మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు.

రౌండ్ టేబుల్ సమావేశం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నవాబుపేటలోని ఓ ఫంక్షన్ హాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్, ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు జియా మాట్లాడారు. ఆటోనగర్‌లోని మైనార్టీ గురుకుల ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతుల్లేవని చెప్పారు. ఈ విషయమై కోటమిట్టలోని షాదీమంజిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీని ఈ నెల 23న నిర్వహించనున్నామని చెప్పారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఆవాజ్ రాష్ట్ర నేతలు రషీద్, రెహ్మాన్, ఎస్డీపీఐ నేతలు అజీజ్, ఫైజల్, కాంగ్రెస్ పార్టీ నేతలు ఫయాజ్, మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సామగ్రి వితరణ



నెల్లూరు(బృందావనం): బాలాజీనగర్‌లోని గీతామయి వృద్ధాశ్రమానికి నిత్యావసర సామగ్రిని బుధవారం అందజేశారు. నాగరాజుపల్లి పట్టాభిరామయ్య జ్ఞాపకార్థం కుమారుడు మధు, కోడలు చంద్రకళ బియ్యం బస్తాను అందజేశారని విశ్వమాత సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు దూబిశెట్టి కల్యాణి తెలిపారు. సభ్యులు మృదుల, రాము తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతల ఆలయాలకు సారె సమర్పణ



నెల్లూరు(బృందావనం): శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని నగరంలోని వివిధ ప్రాంతాల్లో కొలువైన గ్రామదేవతల ఆలయాలకు సారెను అందజేశామని ధర్మసింధు ఆధ్యాత్మిక సేవా సమితి నిర్వాహకుడు ధన్వి శ్రీనివాస్ పేర్కొన్నారు. వైకుంఠపురంలోని కాశీనాయన ఆశ్రమంలో గల దుర్గమ్మ ఆలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆలయాల నిర్వాహకులకు వీటిని సత్యసాయి వెలుగు బృంద సహకారంతో అందజేశారు. సభ్యులు మహంకాళి వెంకటేష్, సిద్ధూ, దేవకుమార్, బాణాల నాగూర్, వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

స్పాస్టిక్స్ సెంటర్‌లో అన్నదానం



నెల్లూరు సిటీ: నగరంలోని ఎమ్మెస్సార్ స్పాస్టిక్స్ సెంటర్‌లో అన్నదానాన్ని బుధవారం నిర్వహించారు. దాసరి అనంత పద్మనాభం ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని కార్యక్రమాన్ని చేపట్టారు. దాసరి హైమావతి, రాజేంద్రప్రసాద్, స్పాస్టిక్స్ సెంటర్ అడ్వైజర్ దాసరి దుర్గాప్రసాద్, కిరణ్, ప్రిన్సిపల్ గుర్నాథరావు, వైస్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.